పి.ఎల్.పురంలో పనులు నిలిపివేసిన ఇరిగేషన్ అధికారులు

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పిఎల్.పురం గ్రామంలో కొండ గెడ్డ కాలువపై జరుగుతున్న పనులను ఇరిగేషన్ అధికారులు పరిశీలించి, పనులు నిలిపివేశారు. గ్రామంలో కొండ గెడ్డ కాలువ అభివృద్ధితోపాటు, కాలువపై కల్వర్టుల నిర్మాణం, కాలువగట్టు చదును చేయటం విశాలాంధ్రలో వచ్చిన వార్త ఆధారంగా ఇరిగేషన్ డిఈ ఎస్.జగదీశ్వరరావు, ఏఈ శ్రీరామమూర్తి పరిశీలించారు. చేస్తున్న పనులకు అనుమతులు లేవని, ఏ నిధులతో పనులు చేస్తున్నారని సచివాలయ సిబ్బందిని ప్రశ్నించారు. పంచాయతీలో తీర్మానం చేసి పనులు చేస్తున్నట్లు సిబ్బంది తెలిపారు. అయితే పంచాయితీ చేసిన తీర్మానం తోపాటు పనులు చేసేందుకు అనుమతులు కోరాలని, అనుమతులు ఇచ్చిన తర్వాతనే పనులు చేయాలని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

కార్పొరేట్ అనుకూల బడ్జెట్‌ను వ్యతిరేకిచండి : వామపక్ష పార్టీలు

విశాలాంధ్ర-అనకాపల్లి : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్ ను ప్రజలు వ్యతిరేకించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబులు పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్షపార్టీలు పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా శనివారం నెహ్రూ చౌక్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచిన ఉపాధి హామీ పథకంలో రూ.60 వేల కోట్లు బడ్జెట్ లో కోత విధించారని, అలాగే పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు చేకూర్చే విద్య, వైద్యం రంగాలల్లోను, వ్యవసాయ రంగానికి, ఉపాధిహామీ పథకానికి కూడా బడ్జెట్ ను తగ్గించారని ఆరోపించారు. కార్పొరేట్ అదాని, అంబానీ వారికి ప్రయోజనం కలిగే విధంగా బడ్జెట్లో అనేక రాయితీలు కల్పించారని చెప్పారు. వికసిత్ భారత్ కోసం రూపొందించిన బడ్జెట్ గా మోడీ ప్రభుత్వం వర్ణించడం పచ్చి మోసమని, ఈ బడ్జెట్ చీకటి భారత్ నిర్మించేదని విమర్శించారు. ఇటీవల అమెరికా వెళ్లిన ప్రధాని మోడీ భారతదేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టి అమెరికాకు రూ.5 లక్షల కోట్ల మేర మేలు జరిగేలా చమురు ఉత్పత్తులు, యుద్ధ విమానాల ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. జిఎస్ టీ, విద్యుత్ చార్జీల భారాలు వేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందన్నారు. ఈ బడ్జెట్ గొప్పగా ఉందని రాష్ట్ర టిడిపి, జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం చెప్పడం కేంద్రానికి దాసోహం అవ్వడమే అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన చట్ట హామీలు అమలుకు ఎటువంటి కేటాయింపులు చేయని ఈ బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి ఎలా దోహదపడుతుందని ప్రశ్నించారు. తమ అధికార ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టి మోడీ ప్రభుత్వానికి భజన చేయడం కూటమి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. బడ్జెట్ లో పేదరిక నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఉపాధి నిధులు తగ్గించారన్నారు. కార్పొరేట్ కంపెనీలు బ్యాంకులకు ఉన్న రూ.10 వేల కోట్ల అప్పులను మాఫీ చేశారని, తిరిగి బ్యాంకులు వారికి అప్పులు ఇచ్చే విధంగా కేంద్రం చర్యలు తీసుకుందని ఆరోపించారు. నిత్యవసర ధరలతో పాటు,అన్నింటి ధరలు పెరిగాయి అన్నారు. కేంద్ర బడ్జెట్ వివిధ రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో తమ విజయం కోసం, కార్పొరేట్లకు సంపద కూడబెట్టేందుకు అనుగుణంగా. రూపొందించిందని , ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళన ఉద్ధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యన్నారాయణ, సిపిఐ జిల్లా నాయకులు సన్యాసిరావు, శంకరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనివాసరావు, అల్లు రాజు, బి.ఉమామహేశ్వరరావు, జి.సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో నలుగురు మైనర్లు జువైనల్ జస్టిస్ బోర్డుకు తరలింపు

కృష్ణదేవిపేట ఎస్సై వై.తారకేశ్వరరావు

విశాలాంధ్ర-గొలుగొండ : గొలుగొండ మండలం కృష్ణదేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం కేసులో నలుగురు అనుమానిత బాలులను అదుపులోకి తీసుకొని జువైనల్ జస్టిస్ బోర్డులో ప్రవేశపెట్టడం జరిగిందని కృష్ణదేవపేట ఎస్సై వై తారకేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎస్సై తారకేశ్వరరావు మాట్లాడుతూ ఎయల్ పురం గ్రామంలో వినాయక వీధికి చెందిన గుడివాడ అప్పలనాయుడు ఇంట్లో తెలియని వ్యక్తులు ఇంటి వెనుక గ్రిల్స్ ఉన్న తాళాలు పగలగొట్టి గ్యాస్ పొయ్యి గ్యాస్ సిలిండర్ కొన్ని వస్తువులు దొంగిలించారని ఫిర్యాదు చేశారన్నారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా సోమవారం నలుగురు అనుమానితో బాలురు (మైనర్లు) ఏ ఎల్ పురం లో వినాయకుడు గుడి వద్ద మధ్యవర్తుల సమక్షంలో అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందన్నారు. దొంగిలించిన వస్తువులను మధ్య భక్తుల సమక్షంలో స్వాధీనం చేసుకొని నలుగురు మైనర్లను విశాఖపట్నంలో జువైనల్ జస్టిస్ బోర్డ్ కు తరలించడం జరిగిందని తారకేశ్వరరావు తెలిపారు.

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను తక్షణమే వాయిదా వేయాలి : ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-అనకాపల్లి : రేపు జరిగే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలు వాయిదా వెయ్యాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వియ్యపురాజు ప్రభుత్వాన్ని కోరారు. రోస్టర్ పాయింట్లను సవరించిన తర్వాతే మెయిన్స్ నిర్వహించి అభ్యర్థులకు న్యాయం చేయాలని అన్నారు. రేపు జరిగే గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేసి నూతన షెడ్యూల్ విడుదల చేసి నిర్వహించాలని లోపాలను సరి చేసేందుకు ప్రత్యేకమైన కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నా అన్నారు. గత ప్రభుత్వం అధికారం కోసం గ్రూప్ టూ ను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తే ఈ కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం కోసం నిరుద్యోగులను మోసం చేసిందని రోస్టర్ చేయకున్నా ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుందని అన్నారు. రేపే గనుక గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తే ఫెయిల్ అయిన అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడతారని ఎవరైనా ఆత్మహత్య చేసుకుంటే గనక అది ప్రభుత్వ హత్యగానే అవుతుందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా రోస్టర్ అమలు చేస్తే అర్హత గల అభ్యర్థులు నష్టపోతారన్నారు ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణమే స్పందించి అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆదర్శ పాఠశాలలో 6వతరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : జిల్లాలోని 5 మోడల్ స్కూలు లలో (ఆదర్శ పాఠశాల)లో 2025-2026 విద్యా సంవత్సరము నకు 6వ తరగతిలో విద్యార్థుల ప్రవేశము కొరకు 20.04.2025 (ఆదివారం) నాడు జిల్లా వ్యాప్తముగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఏ మండలములో ఆదర్శ పాఠశాల లు పనిచేయుచున్నవో ఆ పాఠశాల ల యందు 20.04.2025 న ఉదయం 10-00 గం.ల. నుండి ఉదయం 12.00 గ.ల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష 5వ తరగతి స్థాయి లో తెలుగు/ఇంగ్లీష్ మీడియ లో నిర్వహించబడును. ఈ ఆదర్శ పాఠశాల లో భోధనా మాధ్యమము ఆంగ్లములో ఉంటుందని అన్నారు. ఈ పాఠశాలలో విద్యనభ్య సించుటకు ఎటువంటి ఫీజులు వసూలు లేవని తెలిపారు.

ప్రవేశ అర్హతలు : 1) వయస్సు : ఓ.సి. బి.సి. (ఓసి, బిసి) కులాలకు చెందిన విద్యార్థులు 01.09.2013 - 31.08.2015 మధ్య పుట్టి ఉండాలి. యస్.సి., ఎస్.టి. (ఎస్సీ, ఎస్టి) కులాలకు చెందిన విద్యార్థులు 01.09.2011 - 31.08.2015 మధ్య పుట్టి. 2) సంబంధిత మండలములో ప్రభుత్వ లేక గుర్తింపు పొందిన పాఠశాలలో నిరవదికంగా 2023-24, 2024-25 విద్యా సంవత్సరములు చదివి వుండాలి. 2024-25 ఎద్యా సంవత్సరములో 5వ తరగతి చదువుతూ ప్రొమోషన్ అర్హత పొంది ఉండాలన్నారు. 3)దరఖాస్తు చేయడానికి ముందుగా వివరములతో కూడిన సమాచారపత్రము కొరకు www.cse.ap.gov.in or www.apms.apcfss.in.

దరఖాస్తు చేయు విధానము : 1) అభ్యర్థులు పై అర్హత పరిశిలించి సంతృప్తి చెందిన తర్వాత 24.02.2025 31.03.2025. 2) net banking/credit/debit card Payment Gateway రుసుము చెల్లించిన తరువాత వారికి ఒక జనరల్ నెంబర్ కేటాయించబడుతుందని ఆ జనరల్ నెంబరు ఆధారముగా www.cse.ap.gov.in/www.apms.ap.gov.in (Online) చేసుకోవలయును. 3). పరీక్ష రుసుమము: ఓసి, బిసి లకు రూ. 150/- (అక్షరములా 150/- రుపాయులు మాత్రమే). ఎస్సీ, ఎస్టిలకు రూ. 75/- (అక్షరములా 75/-రూ. మాత్రమే). 5) 6వ తరగతి ప్రవేశమునకు పై ప్రవేశము నకు పై ప్రవేశ పరీక్షలో ఓసి, బిసి విద్యార్థులు 35 మార్కులు. ఎస్సీ, ఎస్టి విద్యారులు కనీసం 30 మార్కులు సాధించాలన్నారు. 6) ప్రవేశములు ప్రతిభ ఆధారముగా (అనగా ప్రవేశ పరీక్షలో పొందిన మార్కులు ఆధారముగా , రిజస్ట్రేషన్ రూల్స్ ప్రకారము ఇవ్వబడుతుందని తెలిపారు. 7) ప్రవేశ పరీక్ష ప్రశ్నప్రతము Objective Typeలో ఉండును. ఇతర వివరములకు సంబందిత ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ లేక మండల విద్యాశాధికారిని /జిల్లా విద్యాశాఖాధికారిని/ మండల విద్యాశాఖాదికారిని కార్యాలయాన్ని సంప్రదించాలని అప్పారావు నాయుడు ప్రకటనలో పేర్కొన్నారు.

మండల కేంద్రంలో తడి, పొడి చెత్త సేకరణ

విశాలాంధ్ర-నాతవరం : నాతవరం మండల కేంద్రంలో శనివారం ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్తను సేకరించడం జరిగింది. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నిర్వహణలో భాగంగా, గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి తద్వారా, చెత్త నుండి సంపద కేంద్రం యొక్క ప్రయోజనాలను ప్రజలకు వివరించడం జరిగింది. ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లాలం శేషు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారుల్లో విద్య పట్ల ఆసక్తి కలిగించాలి

విశాలాంధ్ర- కె కోటపాడు : చిన్నారుల్లో విద్య పట్ల ఆకర్షితులయ్యేలా అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి ఎం ఎం పట్నాయక్ తెలిపారు. శనివారం మండల కేంద్రం కే కోటపాడులో అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన జ్ఞాన జ్యోతి ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో గుణాత్మక విద్యను అందించేందుకు పాటు పడాలన్నారు. అంగన్వాడీ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి ఉపాధ్యాయులు బోధనోపకరణాల ద్వారా ఆసక్తి కలిగించేటట్లు చిన్నారులకు బోధించడంపై ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జ్ఞానజ్యోతి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ 1, 2 కే సత్యనారాయణ డివిడి ప్రసాద్, సిడిపిఓ మంగతాయారు సూపర్వైజర్లు సుశీల, రాములమ్మ రిసోర్స్ పర్సన్ అశోక్‌కుమార్, ఉమామహేశ్వర రావు, త్రినాధరావు పాల్గొన్నారు.

పనుల్లో నిర్లక్ష్యం తగదు : ఎంపీడీఓ రవికుమార్

విశాలాంధ్ర-కశింకోట : పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని మండల ఎంపీడీఓ రవి కుమార్ పంచాయతీ సిబ్బందిని హెచ్చరించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కొనసాగిన పారిశుధ్య పనులను శనివారం ఆయన పరిశీలిం చారు. రోడ్లపై మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, చెత్తను రోడ్లపై వేయకుండా పంచాయతీ ట్రాక్టరులో వేయాలని ప్రజలకు సూచించారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఈఓ పీఆర్డి మొరల వెంకటలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శులు సంఘం రామచంద్రరావు, సత్యారావు తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-యలమంచిలి : 33/11 కెవి యలమంచిలి సబ్‌స్టేషన్ పరిధిలో 11 కెవి రాంబిల్లి రూరల్ ఫీడర్ సంబంధించి లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సోమలింగపాలెం, కట్టుపాలెం, రామారాయుడుపాలెం, యలమంచిలి వ్యవసాయ కనెక్షన్ లు, యర్రవరం వ్యవసాయ కనెక్షన్ లు, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, అవకాశం ఉన్న చోట ఉదయం 2 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ లకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

గొలుగొండ రెవిన్యూ కార్యాలయంలో రికార్డులు తనిఖీ

నర్సీపట్నం ఆర్డీవో వివి రమణ

విశాలాంధ్ర-గొలుగొండ : సాధారణ తనిఖీల్లో భాగంగానే మండల రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను తనిఖీలు నిర్వహించడం జరిగిందని నర్సీపట్నం ఆర్డిఓ వీవి రమణ తెలిపారు. శనివారం గొలుగొండ మండలం రెవెన్యూ కార్యాలయం లో పలు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు అనంతరం భూ సమస్యలపై వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మండలంలో పాత మల్లంపేట రెవెన్యూ పరిధిలోగల చంద్రపాలెం భూముల్లో అనే ఏళ్లుగా గిరిజనులు సాగులో ఉన్న డి-ఫారం భూములను వారికి అప్పగించాలని గిరిజన సంఘం నేత అజయ్‌కుమార్ ఆధ్వర్యంలోవినతి పత్రాలు అందించారు. అదేవిధంగా సిహెచ్ నాగపురం పంచాయతీలో శివారు గ్రామమైన పల్లా ఊర్లో గ్రామకంతం భూమిని ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకొని భూమిని స్వాధీనం చేసుకొని గ్రామస్తులకు అప్పగించాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు వేగుబల్ల శివ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం అందించారు.

వెంకన్న ఉత్సవాలు అట్టహాసంగా జరగాలి

ఏర్పాట్లపై అధికారులతో రాష్ట్ర హోం మంత్రి అనిత సమీక్ష

విశాలాంధ్ర-నక్కపల్లి : ఉత్తరాంధ్ర పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రజలందరూ సహకారంతో నిర్వహించేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మార్చి 10వ తేదీ నుంచి ఐదు రోజులపాటు జరిగే వార్షిక కల్యాణోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు విషయమై రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత శనివారం సాయంత్రం ఉపమాక వెంకటేశ్వర స్వామి సన్నిధికి వచ్చారు వచ్చిన ఆమెకు ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, మాజీ చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జి, ఆకేటి గోవిందరావు, సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు, కురందాసు నూకరాజు వైబోయిన వెంకటరమణ, దేవర సత్యనారాయణ లతోపాటు పలువురు స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవాలు జరిగే పలు ప్రదేశాలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులు దర్శనాలకు వచ్చేటప్పుడు ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా చూసుకోవాలని అన్నారు ఆలయం లోపల గాని బయట గాని వాహనాలు పార్కింగ్ ఉండడానికి వీలు లేదని సూచించారు. తను కూడా కాలినడకనే దర్శనానికి వస్తానని ఎవరికి అక్కడ ఇబ్బందులు కలిగించనని చెప్పారు. సువ్వా రాట్లు జరిగే ప్రదేశాన్ని స్వామివారి స్నానం చేసే బంధురు సరస్సును భక్తులు దర్శించుకున్న ప్రదేశాలు కొండమీదకి వెళ్లే మార్గాలను కళ్యాణం జరిగే ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు భక్తులు స్నానం చేసేందుకు సరస్సులో ఎటువంటి నాచు లేకుండా చూసుకోవాలని లోతుకి వెళ్లకుండా బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు. భక్తులు స్నానమాడే ప్రదేశానికి సంబంధించిన పూర్తి వివరాలను కొప్పిశెట్టి బుజ్జి మంత్రికి వివరించారు రథం తిరిగే ప్రదేశాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన బాధ్యులతోని ప్రధాన పూజారి గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు లతో మాట్లాడారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు అందరికీ జిల్లా అధికారులకు ఆహ్వానాలు పంపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నేరుగా ఆహ్వానిస్తానని మంత్రి వారికి చెప్పారు. ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని భక్తులకి ఎటువంటి అసౌకర్యం జరగకుండా కన్నులారా స్వామివారిని చూసి ఆనందపడే విధంగా ప్రయత్నిద్దామని చెప్పారు. ఈ సందర్భంగా ఐదు రోజులపాటు స్వామివారిని అలంకరణకు సంబంధించిన నగలు ఉండేటట్లు కృషి చేయాలని మంత్రికి తెలియజేశారు. టీటీడీ అధికారులతో మాట్లాడి భద్రత విభాగంతో మాట్లాడి ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. ఉత్సవాలు ఘనంగా జరగాలని ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొకూడదని వీఐపీలు వస్తే వారికి సంబంధించి ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. భక్తులు స్వామివారి దర్శించుకోవడం వచ్చే రహదారి మార్గాలను పరిశీలించారు. ఎక్కడ మంచినీటి కొరత లేకుండా వాటర్ ప్యాకెట్ వాడుకున్న వాటర్ బాటిల్స్ వాడేటట్లు చూసుకోవాలని సూచించారు. ఉత్సవాలకు సంబంధించి ఎన్నికల కోడ్ అనంతరం అన్ని శాఖల అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. ఆమెతోపాటు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు, పాయకరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ గెడ్డం బుజ్జి ,మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, రాష్ట్ర యువ నాయకుడు గుర్రం రామకృష్ణ, కార్మిక సంఘం నాయకుడు మజ్జూరి నారాయణరావు, నానేపల్లి రాఘవులు, గింజల లక్ష్మణరావు, కొంద్ర కాసులు, అయినంపూడి అప్పలరాజు, వెలగ శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, మీగడ సత్యనారాయణమూర్తి ,ఆకేటి శాంతి, తోలేటి శ్రీను, చించులపు పద్దు, కొంకుపూడి దొరబాబు, కొప్పిశెట్టి జగదీష్ ,దార్ల కృష్ణ ,గొణ గాల రామకృష్ణ, చిక్కాల శ్రీను గాంధీ, వెలగా సుధాకర్, రత్నాజీ పాము గణేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి అంగన్వాడీ వర్కర్‌కు గాయాలు

విశాలాంధ్ర-కే కోటపాడు : ఇంటిలో వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలి అంగన్వాడీ వర్కర్ కు తీవ్ర గాయాలైన సంఘటన ఇక్కడ జరిగింది. ఈ మండలం భూమిరెడ్డి పాలెం అంగన్వాడి మినీ సెంటర్ వర్కర్ ఉమాపార్వతి శనివారం తన ఇంట్లో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి గాయాల పాలయ్యింది. స్థానిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. తీవ్రంగా గాయాల పాలైన ఉమా పార్వతికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల కన్వీనర్ ఎర్ర దేవుడు ఐసిడిఎస్ అధికారులను కోరారు.

ఘనంగా జ్ఞాన జ్యోతి రెండో విడత కార్యక్రమం



విశాలాంధ్ర-మాకవరపాలెం : రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు శనివారం జ్ఞాన జ్యోతి రెండో విడత కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాకవరపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ పి.రామ్మోహన్రావు మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ఈశిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ సెంటర్లలో ఉన్న పిల్లలకు విద్యా విషయక అంశాలపై ప్రత్యేక శ్రద్ధవహించి, పిల్లల నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అభివృద్ధి అధికారి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ఈశిక్షణలో నేర్చుకున్న అంశాలను పిల్లలకు బోధించాలని, ఆట, పాటల ద్వారా బోధించి విద్య పట్ల ఆసక్తి కలిగించాలని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి-2 పిఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 1 జాన్ ప్రసాద్ మరియు శిక్షణ కార్యక్రమం రిసోర్స్ పర్సన్లు రాము ,వరహాలు బాబు ,కరుణ సరోజిని రామలక్ష్మి రమణమ్మ పాల్గొన్నారు పాల్గొన్నారు. అంగన్వాడి కార్యకర్తలు అందరూ పిల్లల్లోని సృజనాత్మక మరియు భావోద్వేగఅభివృద్ధి పెంపొందించడానికి ఉపయోగపడే బోధన అభ్యసన సామాగ్రిని తయారు చేశారు.

డీఎస్సీలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మెగా డీఎస్సీలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు (ఎస్ఎస్ఏ) వెయిటేజ్ ఇవ్వాలని బుచ్చయ్యపేట మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ పద్ధతిలో సుమారు 13 సంవత్సరాలుగా వివిధ విభాగాలులో సిఆర్ఎమ్టీఎస్, ఎంఐఎస్, ఐఆర్టి, డిటీఓ, అకౌంటెంట్, పీటీఐఎస్, మెసెంజర్ పని చేస్తున్న మాకు ఎటువంటి జీతాలు పెరుగుదల గాని, ఎమ్టీఎస్, హెచ్ఆర్ పాలసీగాని అమలుచేయలేదు కాబట్టి ఉపాధ్యాయులుగా ఎస్జిటి పోస్టులకు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కు మేము అన్నీ అర్హతలు కలిగి ఉన్నామని కాబట్టి 2024 మెగా డిఎస్సీ లో మా సర్వీస్ లో భాగంగా 10 మార్కులు వెయిటేజ్ ఇచ్చి న్యాయం చేయాలని బుచ్చయ్యపేట మండల సమగ్ర శిక్ష ఉద్యోగుల అధ్యక్షులు తాటికొండ శ్రీను, ఆర్పి కుమార్, జి. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

క్లాప్ మిత్రలు, గ్రీన్ అంబాసిడర్లతో సమావేశం

విశాలాంధ్ర - వి.మాడుగుల : శనివారం మాడుగుల మండలంలో కేజే.పురం సంపద కేంద్రంలో మాడుగుల మండల స్పెషల్ ఆఫీసర్ కె. వీరన్ననాయుడు, ఎంపీడీవో కొంకి అప్పారావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతోను క్లాప్ మిత్రులతోనూ గ్రీన్ అంబాసిడర్స్‌తోను సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ వీరన్ననాయుడు మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన తడి చెత్త పొడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు తయారు చేసి దానిని విక్రయించడం ద్వారా పంచాయితీ ఆదాయాన్ని ఏ విధంగా సమకూర్చుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ర్యాలీగా ఇంటింటికి తిరిగి గ్రామస్తులకు తడి పొడి చెత్తపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవోపిఆర్డి పీఎల్.సతీష్‌కుమార్, కేజే.పురం పంచాయతీ కార్యదర్శి బి.నవీన్ దొరతో పాటు మండలానికి సంబంధించి పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్స్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మార్చి 19 వరకు బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం

విశాలాంధ్ర-చీడికాడ : మండలంలోని అన్ని గ్రామాలలో మార్చి 19వరకు బ్రూసెల్లా వ్యాధి నిరోధక టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నామని మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు చిట్టి నాయుడు అన్నరు ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఖండివరం గ్రామంలో బ్రూసెల్లా వాక్సిన్ కార్యక్రమాన్ని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాడి రైతులు 4 నుంచి 8 నెలల వయసు గల ఆడ పెయ్యలకు ఈ టీకాలు విధిగా వేయించాలని కోరారు ఈకార్యక్రమంలో ఖండివరం పశు వైద్యాధికారి గణేష్ సిబ్బంది సంతోష్ కుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ చోరీ

విశాలాంధ్ర -యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్ .రాయవరం గ్రామంలో పలు ద్విచక్ర వాహనాల్లో పెట్రోల్ చోరి గురైంది. వివరాల్లోకెళితే శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుత్తుతెలియన వ్యక్తులు గ్రామంలో మెయిన్ రోడ్ లోని సుమారు 11 ద్విచక్ర వాహనాల్లో పైపులు కట్ చేసి పెట్రోలు దొంగలించడం జరిగింది. .శనివారం ఉదయం వాహనదారులు తీసుకుని వెళ్దాం సమయంలో పెట్రోల్ పైపు కోసి ఉండడంతో గమనించారు. గతంలో కూడా కొన్ని ద్విచక్ర వాహనాల్లో కూడా ఇదేవిధంగా పెట్రోల్ చోరి గురైందని వాహనదారులు అంటున్నారు. పోలీసులు ఇటువంటి వాటిపై గట్టి నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు .

విద్యాసంస్థ పుంత రోడ్డు ఆక్రమణపై రాష్ట్ర హోంమంత్రి అనితకు ఫిర్యాదు

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పి.ఎల్.పురం గ్రామలో పుంత రోడ్డును విద్యాసంస్థ ఆక్రమించుకున్న విషయమై రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ పదాల సోమన్న దొర తో పాటు పలువురు నక్కపల్లి మండలంలోని, ఉపమాక దేవస్థానం వద్ద హెూం మంత్రి వంగలపూడి అనితను కలిసి సర్వే చేసి, ఆక్రమణ తొలగించాలని వినతిపత్రం అందజేశారు. గతంలో పుంత రోడ్డు ఆధారంగానే రాకపోకలు జరిగేవని, వేరే రోడ్డు వేయటం వల్ల పుంత రోడ్డు ఉపయోగంలో లేకుండా పోయిందని తెలిపారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కొండ గెడ్డ కాలువతో పాటు, పుంత రోడ్డు కూడా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అయితే విద్యాసంస్థ 300 మీటర్లు పొడవున ఆక్రమించుకుందని ఆక్రమణలు తొలగిస్తేనే అభివృద్ధి చేసేందుకు వీలుంటుందని హెూం మంత్రి అనితకు వివరించారు.

కళ్యాణ మహాశివరాత్రి పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే రాజు

విశాలాంధ్ర-చోడవరం : రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన అతి పురాతన స్వయం భూ గౌరీశ్వరాలయాలు లో ఒకటైన చోడవరం పురాణ గంగా సమేత గౌరీ పరమేశ్వరుల వారి దేవస్థానంలో నిర్వహించనున్న కళ్యాణ మహాశివరాత్రి పోస్టర్ ను శనివారం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్. రాజు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ నెల 24 నుండి మార్చి ఒకటి వరకు కళ్యాణమహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయ పుష్కరిణి అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గూనూరు సురేష్, ఈ.ఓ. ఎస్.వి.వి సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీ జీ.వి సత్యనారాయణ, ఆలయ అర్చకులు కొడమంచిలి చలపతిరావు, షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), వెంకట్రావు, సంగీస మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అవంతి కళాశాలలో రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమం

విశాలాంధ్ర-మాకవరపాలెం : అవంతి ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ సంయుక్తంగా రోడ్ భద్రతా మరియు పాటించవలసిన నిబంధనలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఎన్‌సీసీ ఆఫీసర్ డా.వి హరికిరణ్ అధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నర్సీపట్నం డిప్యూటీ సూపరెండెంట్ అఫ్ పోలీస్,టి.శ్రీనివాసరావు, గౌరవ అతిధులుగా నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఎల్. రేవంతమ్మ, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ డి. దామోదర నాయుడు కళాశాల ప్రినిసిపాల్ డా. సి. మోహన్ రావు మరియు వైస్ ప్రినిపాల్ డా. ఆర్ ప్రసాద్ రావు విచ్చేసారు. డిప్యూటీ సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనాలు నడపాలనుకొనేవారు సంబంధిత శాఖ నుంచి వాహనం నడపడానికి సరిపడు అర్హతలు ఉన్నట్లు గా ధ్రువ పత్రం పొందాలి అలాగే ప్రతీ ఒక్కరు శిరస్త్రాణం విధిగా ధరించి వాహానాలను నడపాలని, భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. విలాసాల కోసం యువత మాదక ద్రవ్యాలు వినియోగంతో పాటు రవాణా కూడా చేస్తున్నారని అలా చేసేవారికి కఠినమైన శిక్షలు అమలు చేస్తున్నారు. జాగ్రత్త వహించాలని సూచిందారు. నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఎల్. రేవతమ్మ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తరువాత విధిగా ధ్రువ పత్రాలు పొందిన తరువాత వాహనాలను నడపడం ప్రారంభించాలని తెలిపారు అలాగే యువత డబ్బుకు ఆశ పడి మాదక ద్రవ్యాలు రవాణా కు పాల్పడు తున్నా రని, సంస్కారం, కష్టపడే తత్వం ఉంటే జీవితం లో విజయం సాదించవచ్చని చెప్పారు. మొబైల్ ఫోన్ ను మంచి కోసం కంటే ఎక్కువగా చెడుకోసం ఉపయోగించి విద్యార్థిని విద్యార్థులు చెడిపోతున్నారని, అలా కాకుండా చదువు మీద ద్రుష్టి సారించి విజయాన్ని అందుకోవాలని చెప్పారు.సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ డి. దామోదర నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం యువత మొబైల్ ఎక్కువ గా వినియోగిస్తున్నారని తెలియని మొబైల్ ఆప్స్ ఉపయోగించడం ద్వారా మోసపోతున్నారని సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్ ద్వారా మన వ్యక్తిగత సమాచార%శీ% ,దొంగిలించి మన అక్కౌంట్ లో నగదును దొంగిలించడం జరుగుతుంది. అలాగే సోషల్ మీడియా ఉపయోగిస్తున్నప్పుడు జర భద్రం వహించాలని తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రోడ్ భద్రతా నియమాలు పాటించి మీ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని, అలాగే మాదక ద్రవ్యాలు రవాణాపై కఠినమైన శిక్షలు ఉన్నాయని, అటువంటి చర్యలకు పాల్పడి మీ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. అనంతరం ముఖ్య అతిధులను శాలువా తో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ఆఫీసర్ బి. గణేష్, అధ్యాపకులు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, వాలంటీర్లు 600 మంది విద్యార్థిని విద్యార్థులు ఏఓ డానియల్ రాజు పాల్గొన్నారు.

శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని మొగలిపురం శివారు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వీర ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట సందర్భంగా ఈనెల 21 నుండి 26వ తేదీ వరకు ప్రత్యేక పూజలు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలు నడుమ నిర్వహిస్తున్నారు. 22వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుండి వేద పండితులచే గణపతి ప్రార్థన, గణపతి మూలమంత్రజపములు, వేదపారాయణ, క్షేత్రపాలక యోగిణి, నవగ్రహ మండపారాధన, సూర్యనమస్కారములు, జపములు, దాన్య దివాసము, హెూమం, కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు బూడి ముత్యాలనాయుడు, పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ పాల్గొని స్వామి వారి హెూమం దగ్గర పూజలు చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం శ్రీవీరాంజనేయ యూత్ కమిటీ సభ్యులు ముత్యాలనాయుడును శాలువాతో సన్మానించి స్వామివారి మెమొంటోని అందజేశారు. ఈనెల 23వ తేదీ ఆదివారం 11.43 నిమిషాలకు స్వామి ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం తెలిపారు. 24 వ ప్రత్యేక ప్రజలు, 25న ప్రత్యేక పూజలు 26 న మహాశివరాత్రి సందర్భంగా అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించి, మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతో వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు, ఐ డి బాబు, గండి ముత్యాలనాయుడు, సురేష్, కన్నంనాయుడు, మోహన్ ,దేముడునాయుడు, రమేష్, నవీన్, చెల్లంనాయుడు, అనంత్, వసంత్, సాయి కుమార్, కరక రాము, గురి శ్రీనివాస్, గండి రవికుమార్ యువ సైన్యం పాల్గొన్నారు.

ఆర్ఎంపి వైద్యులు సురేష్ మరణం తీరనిలోటు

విశాలాంధ్ర-అనకాపల్లి : ఆర్ఎంపి వైద్యులు, తన చిన్ననాటి స్నేహి తుడు పాటోజు సురేష్ మరణం తనకు తీరని లోటని అనకాపల్లి ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, మహాన్యూస్ ఛానల్ విలేకరి చాగంటి సర్వారావు అన్నారు. పట్టణంలో ఆర్ఎంపీ వైద్యునిగా, ల్యాబ్ టెక్నీషియన్‌గా చూపరిచితుడైన సురేష్ ఈనెల 12న అనారో గ్యంతో అకాల మరణం చెందారు. అనకాపల్లి పట్టణంలో ఆర్ఎంపి వైద్యునిగా రోగుల ఇళ్లకు వెళ్ళి స్వయంగా వైద్య సేవలు అందించేవారు. అయితే అనుకోని విధంగా సురేష్ మృతి చెందటంతో ఆయనకు టుంబ సభ్యులు, బంధు మిత్రులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. కాగా శనివారం సురేష్ దశదిన కర్మ కావటంతో సీనియర్ పాత్రికేయులు సర్వారా వు, ఇతర స్నేహితులందరూ కలిసి స్థానిక లోకావారి వీధిలోని సురేష్ నివాసానికి చేరుకుని స్నేహితుని చిత్ర పటానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సురేష్‌తో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకు ని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సురేష్ లేని లోటును భర్తీ చేయలేమని పేర్కొంటూ, అతని ఆత్మకు శాంతి చేకూ రాలని ప్రార్థించారు. భవిష్యత్తులో తామం తా అండదండగా ఉంటామని సురేష్ కు టుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శిం చిన వారిలో సీనియర్ పాత్రికేయులు చాగంటి సర్వారావు (అవ్వ), శివ, సూరిశెట్టి శివాజీ, రామకృష్ణ, ఎ.రామకృష్ణ, ఎల్.రామకృష్ణ, ఎ.నూకరాజు తదితరులు వున్నారు.

ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాసుల నాయుడు గెలుపుతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-చీడికాడ : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గాదే శ్రీనివాసుల నాయుడు గెలుపుతోనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర పిఆర్టియు వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణానాద్ మూర్తి అన్నారు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గాదే శ్రీనివాసులు నాయుడును గెలిపించాలని కోరుతు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు మండలంలో వరహాపురం హైస్కూలు జి.కొత్తపల్లి కేజీబీ స్కూలు అప్పలరాజు పురం ఖండివరం చీడికాడ తురువోలు చుక్కపల్లి హైస్కూల్లు కోణం గిరిజన బాలురు పాఠశాల సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల మంచాల మోడల్ స్కూల్ కు వెళ్లి ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణనాథ్‌మూర్తి మాట్లాడుతూ గాదే శ్రీనివాసుల నాయుడు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఎన్నో ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించారన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఉపాధ్యాయ సమస్యలు ఉన్నాయని అవి పరిష్కారం కావాలంటే శ్రీనివాసులు నాయుడుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అయన ఉపాధ్యాయులను కోరారు ఈకార్యక్రమంలో రాష్ట్ర పీఆర్టీయు ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్ జిల్లా పిఆర్టియు ఉపాధ్యక్షులు రామారావు మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు దొడ్డి శ్రీనివాస్ దూది శ్రీనివాస్ ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పరదేశి పి ఆర్ టి యు సంఘం నాయకులు గంగరాజు పోతురాజు పాల్గొన్నారు.

పాకలపాటి రఘువర్మ గెలుపుకి కృషి చేయాలి

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలంధ్ర-అచ్యుతాపురం : ఉపాధ్యాయ శాసనమండలికి జరగబోయే ఎన్నికలలో పోటీ చేస్తున్న పాకలపాటి రఘువర్మ గెలుపుకి కృషి చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. శనివారం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ లాలభవాని భాస్కర్, బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు , ఎన్నికల పరిశీలకులుతో కలిసి ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలోనే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో టిడిపిని గెలిపించారని గుర్తు చేశారు . కూటమి ప్రభుత్వం హయాంలో జరుగుతున్న ఎన్నికలలో కూటమి మద్దతు ఇస్తున్న పాకలపాటి రఘువర్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జనసేన , టిడిపి , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో వ్యక్తిని రిమాండ్‌కు తరలింపు : ఎస్సై పి.రామారావు

విశాలాంధ్ర-గొలుగొండ : మండలంలో కొత్త ఎల్లవరం గ్రామానికి చెందిన చింతి రమణమ్మ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఐదు తులాల బంగారాన్ని దొంగతనం చేసిన అదే గ్రామానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై పి. రామారావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఎస్సై రామారావు మాట్లాడుతూ మండలంలో కొత్త ఎల్లవరం గ్రామానికి చెందిన చింతి రవణమ్మ ఈ నెల 12న ధాన్యాన్ని నర్సీపట్నం రైస్ మిల్ కు తీసుకువెళ్లడంతో ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరని గ్రహించిన అదే గ్రామానికి చెందినవ్యక్తి బిందె కింద దాచుకున్న రెండు తులాల నెక్లెస్ రెండు ముప్పావు తులాల బంగారు చైనును దొంగలించారు. దీంతో క్లూస్ టీం సిబ్బంది ఫింగర్ ప్రింట్ సేకరించి దానిద్వారా శనివారం ఐదు తులాల బంగారాన్ని అదే గ్రామానికి చెందిన వ్యక్తి దొంగలించడంతో అతని నుండి బంగారాన్ని స్వాధీనం చేసుకొని ఆ వ్యక్తిని రిమాండ్కు తరలించడం జరిగిందని ఎస్ఐపి రామారావు తెలిపారు.

వైసిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులుగా కొల్లు సత్యనారాయణ

నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-గొలుగొండ : నర్సీపట్నం నియోజవర్గం వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షులుగా కొల్లు సత్యనారాయణ ఆర్.టి.ఐ అధ్యక్షులుగా సుర్ల రమణ నియమించినందుకు నర్సీపట్నం నియోజవర్గం మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం నర్సీపట్నం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ ని కలిసి సాలువలతో సత్కరించారు. అనంతరం సత్యనారాయణ రమణ మాట్లాడుతూ ఎంతో బాధ్యతాయుతమైన పదవులను తమకు కేటాయించడంతో పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్థాయి నుండి వైఎస్ఆర్సిపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమ అంత శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోద్యం మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు తెలపర్తి పెద్దరాజు వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు పాము అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణ, చెత్తపై అవగాహన

విశాలాంధ్ర-పాయకరావుపేట : మండలంలోని పలు గ్రామాలలో అధికారులు పర్యటించి ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో జయప్రకాశరావు, ఈవోపీఆర్డి సిహెచ్ చంద్రశేఖర రావు గ్రామాల్లో పర్యటించి ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, ఉపయోగాల పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు వై.సత్యనారాయణ, దుర్గాప్రసాద్, అప్పలాచారి, మీనా కుమారి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత్ అభియాన్‌లో భాగంగా పలు గ్రామాలు అభివృద్ధి

విశాలాంధ్ర-కశింకోట : కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కశింకోటలో గల రాజీవ్‌గాంధీ ఆర్ఇసిఎస్ పాలిటెక్నిక్ కళాశాల బయ్యవరం, జమాదులపాలెం, తెగాడ, పిసినికాడ, కశింకోట గ్రామాలను దత్తత తీసుకున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భీమిశెట్టి ఉమా శంకర్ తెలియచేశారు. ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో దత్తత గ్రామాలలో సర్వే నిర్వహించి, ఏఏ అంశాలలో అభివృద్ధి చేయాలో పరిశీలించి, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలియచేసారు. శనివారం రీజినల్ కోఆర్డినేటర్ బి.పావని కళాశాలను సందర్శించి ప్రిన్సిపల్, సిబ్బంది మరియు విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దత్తత గ్రామాలు బయ్యవరం మరియు పిసినికాడ గ్రామాల్లో సచివలయాలను సందర్శించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ ప్రిన్సిపల్ కె.శివ, విభాగాధిపతులు రమణ కుమార్, గణేష్,లు, ఆఫీసు సూపరింటెండెంట్ కె శివరామ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గొర్లివానిపాలెంలో మహా శివరాత్రికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సబ్బవరం : సబ్బవరం మండలంలోని గొర్లివానిపాలెం గ్రామంలో శ్రీ ఉమా రామలింగేశ్వర శ్రీలక్ష్మి సత్యనారాయణమూర్తి శ్రీ కోదండ సీతారామ స్వామి వార్ల దేవస్థానంలో 48వ కల్యాణ వార్షికోత్సవ సందర్భంగా మరియు తులసి కుంకుమ బిల్వపత్ర పూజ మహెూత్సవం మరియు మహా శివరాత్రి సందర్భంగా మహా శివునికి ఈనెల 24వ తేదీ నుండి26 వ తేదీ వరకు ప్రత్యేక పూజలు నిర్వహించబడినని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త గొర్లి అచ్చంనాయుడు విలేఖర్లకు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు సంకల్పం విఘ్నేశ్వర పూజతో ప్రారంభించినట్లు తెలిపారు. 26వతేదీ బుధవారం ఉదయం 4 గంటల నుండి మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు యొక్క గోత్రనామాలతో అభిషేకములు జరుపబడును, ఉదయం 9 గంటల నుండి నవగ్రహ పూజా కార్యక్రమాలు విశేష హెూమ కార్యక్రమాలు, మూలమంత్ర హెూమములు నిర్వహించ బడును అదే రోజు 7:30 నుండి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి శ్రీ లక్ష్మీ సత్యనారాయణమూర్తి శ్రీ కోదండ సీతారామ స్వామి వార్ల కళ్యాణ మహెూత్సవాలు వైభవంగా జరుపబడును అని తెలిపారు 27 వ తేదీ గురువారం ఉదయం 9:30 నిమిషాలకు పూర్ణాహుతి అదే రోజు సాయంత్రం 6 గంటల నుండి స్వామి వారి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించబడును అని తెలిపారు. కావున భక్తులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

కర్రి పార్వతమ్మకు ఘన నివాళి

విశాలంధ్ర-అచ్యుతాపురం : సీపీఎం సీనియర్ నాయకురాలు కర్రి పార్వతమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా శనివారం అచ్యుతాపురంలో పార్వతమ్మ చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు , సరగడం రామసదాశివరావు పూలమాలవేసి నివాళులర్పించారు . సిపిఎం శాఖ కార్యదర్శి కే సోమనాయుడు అధ్యక్షతన జరిగిన సభలో మండల కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ పార్వతమ్మ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ఉమ్మడి విశాఖ జిల్లాలో సారాకు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమాన్ని నడిపారన్నారు . మహిళా సంఘం జిల్లా కార్యదర్శిగా ఆడపిల్లలకు కళాశాల చదువులు చదవాలని , రాత్రిపూట చదువు చెప్పడం , ఆటలు పోటీలు వంటి సామాజిక కార్యక్రమాలు ఎన్నో నిర్వహించారన్నారు . సిపిఎం ఉద్యమాలకు తిమ్మరాజుపేట గ్రామంలో వారి ఇల్లు కేంద్ర బిందువుగా ఉండేదని ఉన్నత కుటుంబంలో పుట్టిన కడదాకా ప్రజల కోసం అహర్నిశలు పనిచేశారని కొనియాడారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సరగడం రామునాయుడు, ఆర్.లక్ష్మి, చాపల తాతయ్య , సత్తిబాబు, నాయుడు, కదారి కాసులమ్మ, త్రిమూర్తులమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామాలయం నిర్మాణానికి చందు 20వేలు నగదు విరాళం

కమిటీ సభ్యులకు నగదు అందజేస్తున్న కాండ్రేగుల చందు

విశాలాంధ్ర-మునగపాక : మేజర్ పంచాయతీ మునగపాకలో అంబేద్కర్ కాలనీలోని రామాలయం నిర్మాణానికి నాగులపల్లి గ్రామానికి చెందిన కాండ్రేగుల రామచంద్రరావు (చందు) ఆలయ నిర్మాణానికి 20,000 రూపాయలు నగదు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డొక్కా నాగభూషణం, రాజాన బుజ్జిబాబు, బీలా లక్ష్మణరావు, దిమ్మల నూకరాజు, అప్పలనాయుడు పలువురు పాల్గొన్నారు.

వడ్డాదిలో పరిశుభ్రత, కాన్సర్‌లపై అవగాహన

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని మేజర్ పంచాయితీ వడ్డాదిలో ఉపాధి హామీ కూలీలకు ఎంపీడీఓ వి.విజయలక్ష్మి ఆదేశాలు మేరకు పంచాయితీ ఈఓ లవరాజు ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈఓ లవరాజు మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. అలాగే వడ్డాది పిహెచ్సి ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో కాన్సర్ పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు రొమ్ము కాన్సర్ బారిన పడకుండా వైద్య సిబ్బంది సూచనలు, సలహాలు తీసుకోని పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ రామ కృష్ణారావు, విఆర్ఓ గోవింద, ఏఎన్ఎమ్ లు, ఆశాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి విమెన్స్ ఉషు పోటీల్లో చోడవరం విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-చోడవరం : ఈనెల 20, 21 తేదీల్లో రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా విమెన్స్ ఉషు లీగ్ (చైనీస్ మార్షల్ ఆర్ట్స్) పోటీల్లో చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీకు చెందిన అన్నపూర్ణ 48 కేజీల విభాగంలో బంగారు పథకం సాధించగా, 60 కేజీల విభాగంలో లావణ్య , 65 కేజీల విభాగంలో సాయి లక్ష్మి బంగారు పతకాలు సాధించి సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు ఆంధ్రప్రదేశ్ ఉషు అసోసియేషన్ ఫౌండర్ శ్రీ మోహన ముత్యాలరావు తెలియజేశారు. పథకాలు సాధించిన క్రీడాకారులను ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉషు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నరసింహారావు, ప్రెసిడెంట్ ఆదిశేషులు, విశాఖపట్నం కోచ్ వెంకటేష్, రమ్య అభినందించారు. చోడవరం ప్రాంత గ్రామీణ యువతను క్రీడాకారులుగా, సైనికులుగా మలుచుతున్న గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ సేవలను పలువురు కొనియాడారు.

పెండింగ్ చలానాలపై పోలీస్ తనిఖీలు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలానాలపై శనివారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సీఐ అప్పలరాజు తెలియజేశారు. స్టేషన్ సీఐ అప్పలరాజు ఆధ్వర్యంలో ఎస్సైలు నాగ కార్తీక్, జోగారావు, స్టేషన్ సిబ్బందితో చోడవరం ప్రధాన రహదారిలోలో వాహనాలపై పెండింగ్ చలానాలు చెక్ చేసి వాహనదారులతో మీ సేవా, ఆన్లైన్లో చలానాలు కట్టించారు.

మాడుగులలో క్రాష్ ప్రోగ్రాం ప్రారంభం



విశాలాంధ్ర-వి.మాడుగుల : గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో చేతిపంపుల మరమ్మత్తులకు సంబంధించి క్రాష్ ప్రోగ్రాం శనివారం ఎంపీడీవో కొంకి అప్పారావు ఆధ్వర్యంలో గ్రామీణ నీటి సరఫరా డిఈ జీవీఎస్.ప్రకాష్, ఏఈ ఎస్.నాగమల్లేశ్వరి, శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మొత్తం బోర్లు 1040 దాకా ఉన్నాయని వాటిని మరమ్మతులు చేసి ప్రజలకు మంచినీటిని అందిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్లు మెకానిక్లు తదితరులు పాల్గొన్నారు.